క్లుప్తంగా

నేడు నాగదేవతల, నందీశ్వరుని ప్రతిష్ఠ

మోతీనగర్‌: మూసాపేట డివిజన్‌ పాండురంగ నగర్‌ సమీపంలోని శాస్త్రి నగర్‌లో శివ ఆంజనేయ స్వామి నాగదేవతల, నందీశ్వర పునః ప్రతిష్ఠ, నూతన దీపస్తంభ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా బుధవారం ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గణపతి పూజ, మండపారాధన తదితర పూజలు నిర్వహించారు. గురువారం ఉదయం 10.27 గంటలకు చింతపల్లి వంశీ మోహన్‌ రెడ్డి, డీఎస్పీ చింతపల్లి శోభ, గూడూరి కల్యాణ్‌ రెడ్డిలచే నాగదేవతల, నందీశ్వర పునః ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం అన్న సమారాధన కార్యక్రమం ఉంటుందని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

అయ్యప్ప స్వామి పడిపూజ



పడిపూజలో పాల్గొన్న నాగుల సత్యం

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌లో సుబ్బన్న గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడి పూజ బుధవారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి బీఆర్‌ఎస్‌ బీసీ సెల్‌ నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల సత్యం హాజరయ్యారు. అనంతరం అయ్యప్ప దీక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కన్నె స్వాములు దినేష్‌ నాయుడు, ధర్మేష్‌ నాయుడు, రవి, నాయకులు పి. శ్రీనివాస్‌ గౌడ్‌, ఎం. జనార్దన్‌, సాంబ కృష్ణ, దొండపాటి రాజు, రమణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి



పూజలో పాల్గొన్న కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌

ఓల్డ్‌ బోయిన్‌పల్లి: డివిజన్‌ వ్యాప్తంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌ అన్నారు. అంజయ్యనగర్‌లోని నల్ల పోచమ్మ దేవాలయం చైర్మన్‌ నాగేష్‌ ముదిరాజు ఆలయ ఆవరణ, ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే సహకారంతో ప్రధాన కూడళ్లు, ఆలయాలు తదితర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నర్సింగ్‌రావు, మక్కాల సత్యనారాయణ, బాల్‌రాజు, నాయకులు నరేందర్‌గౌడ్‌, జంగయ్య, హరినాథ్‌, శ్రీను, చందు, సాధిక్‌, శేఖర్‌గౌడ్‌, బాబా, మేరాజ్‌, సిరాజ్‌, ఉమాదేవి, గంగమ్మ పాల్గొన్నారు.





కూకట్‌పల్లి చర్చిలో క్రీస్తు జననంపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న చిన్నారులు

చర్చిల్లో క్రిస్మస్‌ సందడి

కేక్‌ కట్‌ చేసి ప్రత్యేక ప్రార్థనలు

- పండుగ ప్రాధాన్యతను వివరించిన పాస్టర్లు
- పాల్గొన్న ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు



క్రిస్మస్‌ వేడుకల్లో పాల్గొన్న పీఏసీ చైర్మన్‌ గాంధీ, కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌ తదితరులు

కూకట్‌పల్లి:

కూకట్‌పల్లి నియోజకవర్గంలో బుధవారం క్రిస్మస్‌ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్‌లు, పలు పార్టీల నాయకులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కేక్‌ కట్‌ చేసి క్రిస్మస్‌ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్‌ సందర్భంగా ఆయా డివిజన్‌లలో చర్చిలను అలంకరించారు.

పీఏసీ చైర్మన్‌ గాంధీ నివాసంలో..

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానందనగర్‌ కాలనీలోని ఎమ్మెల్యే గాంధీ నివాసంలో క్రిస్మస్‌ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పార్థనలు నిర్వహించారు. కేక్‌ కట్‌ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాంతి, ప్రేమ, నీతి, దయ, కరుణలతో ప్రపంచానికి కొత్త మార్గం నిర్దేశించిన క్రీస్తు జన్మదినం చాలా పవిత్రమైన పండుగ అని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌ దొడ్ల వెంకటేష్‌ గౌడ్‌, క్రైస్తవులు పాల్గొన్నారు.

జనతానగర్‌లోని అపోస్తలిక్‌ చర్చిలో...

మూసాపేట: జనతానగర్‌లోని న్యూ అపోస్తలిక్‌ చర్చిలో క్రిస్మస్‌ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌ తూము శ్రావణ్‌కుమార్‌ పాస్టర్‌ శాంసన్‌, రవిసింగ్‌, విష్ణు, రాజు, అరుణ్‌, రాము, డేవిడ్‌, సంజయ్‌, అబ్బాస్‌, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వివేకానందనగర్‌ కాలనీలోని..

మోతీనగర్‌: అల్లాపూర్‌ డివిజన్‌ శ్రీ వివేకానందనగర్‌ కాలనీలోని ఎల్‌-షద్దాయి ప్రార్థనా మందిరంలో పాస్టర్‌ అనిల్‌కుమార్‌ ఆధ్వర్యంలో క్రిస్మస్‌ వేడుకలు నిర్వహించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో దేవరింటి మస్తాన్‌రెడ్డి, కనకయ్య, రవీందర్‌, శ్రీనివాస్‌రెడ్డి నెల్లి, లంక రాజ్‌కుమార్‌, ఆదిరెడ్డి, ఆదినారాయణ, సతీష్‌రెడ్డి, వేణు, రవికుమార్‌, అప్పారావు, కృష్ణమూర్తి, జాకీర్‌ పాల్గొన్నారు.

గాడ్స్‌ టెంపుల్‌లో...

గాడ్స్‌ టెంపుల్‌లో బీఆర్‌ఎస్‌ సీనియర్‌ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు పాల్గొని కేక్‌ కట్‌ చేశారు. చర్చి నిర్వాహకులు ఆయనను సన్మానించారు.

గౌతమ్‌ నగర్‌లోని పీస్‌ టెంపుల్‌లో...

ఫతేనగర్‌ డివిజన్‌ పరిధిలోని గౌతమ్‌ నగర్‌లోని పీస్‌ టెంపుల్‌, శివశంకర్‌ నగర్‌ కాలనీలోని జబియన్‌ మినిస్ట్రీలో నిర్వహించిన క్రిస్మస్‌ వేడుకల్లో కార్పొరేటర్‌ సతీష్‌ గౌడ్‌ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాస్టర్‌ డేవిడ్‌, శాంతికుమార్‌, జాన్‌పాల్‌, పాపారాయుడు, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో..

ఓల్డ్‌బోయిన్‌పల్లి: ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో క్రిస్మస్‌ వేడుకలను వైభవంగా నిర్వహించారు. అంజయ్యనగర్‌లోని జీసస్‌ క్రైస్ట్‌ సేవియర్‌ మినిస్ట్రీస్‌ చర్చిలో, ఎల్‌ బేతేల్‌ మినిస్ట్రీస్‌ చర్చిలో నిర్వహించిన వేడుకలకు కార్పొరేటర్‌ ముద్దం నర్సింహయాదవ్‌ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. చిన్నారులతో కలిసి క్రిస్మస్‌ కేక్‌ను కట్‌ చేసి సందడి చేశారు. చర్చికి వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌ నాయకులు మక్కాల నర్సింగ్‌రావు, కర్రె జంగయ్య, ఫిరోజ్‌, కాంగ్రెస్‌ డివిజన్‌ అధ్యక్షుడు మల్లికార్జున్‌ యాదవ్‌ నాయకులు కనకరాజు, కవిత, మధుకర్‌ పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీ కాలనీ లార్డ్స్‌ గ్రేస్‌ చర్చిలో బాలానగర్‌ డీసీపీ సురేష్‌ కుమార్‌, ఏసీపీ శ్రీనివాస్‌రావు తదితరులు



పాపిరెడ్డినగర్‌లోని ప్రేయర్‌ హౌస్‌లో ..



క్రిస్మస్‌ వేడుకల్లో చిన్నారుల మధ్య కేక్‌ కట్‌ చేస్తున్న కార్పొరేటర్‌ నర్సింహయాదవ్‌



జనతానగర్‌లోని న్యూ అపోస్తలిక్‌ చర్చిలో శ్రావణ్‌కుమార్‌, పాస్టర్‌ శాంసన్‌ తదితరులు



శ్రీ వివేకానందనగర్‌లోని ఎల్‌-షద్దాయి ప్రార్థనా మందిరంలో సత్యం శ్రీరంగం తదితరులు



జబియన్‌ చర్చిలో కేక్‌ కట్‌ చేస్తున్న ఫతేనగర్‌ డివిజన్‌ కార్పొరేటర్‌ పండాల సతీష్‌ గౌడ్‌ తదితరులు

ముజిగల్‌ నుంచి ట్రినిటీ గ్రేడ్‌



సాక్షి, సిటీబ్యూరో: ఔత్సాహిక సంగీత కళాకారుల ప్రతిభకు అంతర్జాతీయ గుర్తింపుని అందించే ట్రినిటీ గ్రేడ్‌ సర్టిఫికెట్లను తమ ద్వారా పొందవచ్చునని ముజిగల్‌ మ్యూజిక్‌ అకాడమీ వ్యవస్థాపకులు లక్ష్మీనారాయణ యేలూరి వెల్లడించారు. నగరంలోని మియాపూర్‌కు తమ అకాడమీని విస్తరించిన సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా 20 వేల మంది విద్యార్థులు, 500 మంది శిక్షకులతో 40 వేల తరగతుల్ని తాము పూర్తి చేశామన్నారు. కోర్సు పూర్తి చేసిన అనంతరం ట్రినిటీ, ఆర్‌ఎస్‌ఎల్‌ గ్రేడ్‌ సర్టిఫికెట్లను పొందవచ్చునన్నారు.

నేడు భక్తాంజనేయ స్వామి ఆలయంలో కుంభాభిషేకం

నిజాంపేట్‌: బాచుపల్లిలోని శ్రీ భక్తాంజనేయ స్వామి, శ్రీ సప్తమాతృక రాధమ్మదేవి ఆలయాల్లో ఈ నెల 26న పుష్కర కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. గురువారం శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో నవగ్రహాది దేవతాలకు కుంభాభిషేకం, ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించనున్నారు. 27న సప్తమాతృక రాధమ్మదేవి ఆలయంలో శతచండీ యాగ పూర్ణాక పుష్కర కుంభాభిషేకం, అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

27న కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

కుత్బుల్లాపూర్‌: జీడిమెట్ల డివిజన్‌ ఎం.ఎస్‌.రెడ్డి.నగర్‌లోని శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్‌ సందిరి గోవర్ధన్‌రెడ్డి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా 27న గణపతి పూజ, పుణ్యాహ వాచనము, ఋత్విగ్వరణము, కలశస్థాపన, అవాహిత దేవతారాధన, 28న ఉదయం గణపతి, నవగ్రహ, సుబ్రహ్మణ్య, మన్యుసరాక్త, మృత్యుంజయ సహిత రుద్రహోమం, చండీ హోమం, పూర్ణాహుతి, శివ కల్యాణం, ఋత్విక్‌ సన్మానం, మధ్యాహ్నం 1 గంటకు అన్న ప్రసాద వితరణ ఉంటుందన్నారు, భక్తులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు.

బీజేపీ బూత్‌ కమిటీ అధ్యక్షుల నియామకం

దుండిగల్‌: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని పార్టీ మేడ్చల్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి విఘ్నేశ్వర్‌ అన్నారు. బుధవారం దుండిగల్‌లో బీజేపీ పోలింగ్‌ బూత్‌ అధ్యక్షులను ఎంపిక చేశారు. 5 వ బూత్‌ అధ్యక్షుడిగా చలకల కిరణ్‌, 6వ బూత్‌ అధ్యక్షుడిగా నాగేంద్రబాబు, 7వ బూత్‌ అధ్యక్షుడిగా శ్రీధర్‌గౌడ్‌, 8వ బూత్‌ అధ్యక్షుడిగా ఆకుల శివ, 9వ బూత్‌ అధ్యక్షుడిగా కుమ్మరి రమేష్‌లను నియమించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

ఏళ్ల తరబడి నిరీక్షణకు తెర



అర్హులైన పేదలకు కొత్త రేషన్‌కార్డులు

- సంక్రాంతి నుంచి కొత్త దరఖాస్తుల స్వీకరణ
- ప్రజాపాలన దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులు

సాక్షి, సిటీబ్యూరో: పేద ప్రజల ఆహార భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుల ద్వారా రాయితీపై బియ్యం, ఇతర వస్తువులు అందిస్తున్నాయి. గత ప్రభుత్వం రేషన్‌కార్డుల జారీపై దృష్టి సారించకపోవడంతో దరఖాస్తుదారులు ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నారు.

ఆరేళ్లుగా కార్డుల జారీ నిలిపివేత

నగర శివార్లలో ఆరేళ్లుగా పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్‌ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేశారు. రేషన్‌ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు వేలల్లో ఉన్నారు. కార్డుల్లో మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. 2018లో కేవలం ఒకసారి మాత్రమే కొన్ని కార్డులను జారీచేసి పలు కారణాలతో నిలిపివేశారు. పదేళ్లుగా కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న వారు, కార్డుల్లో పిల్లల పేర్లు నమోదు చేయాల్సిన వారంతా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.

లబ్ధిదారుల్లో అయోమయం

రేషన్‌ కార్డుల జారీ కాకపోవడంతో రేషన్‌కార్డుతో పాటు వచ్చే ఆరోగ్యశ్రీ సేవలను పొందలేకపోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్‌ కార్డులను ముడిపెట్టడంతో కార్డులు లేని వారిలో అయోమయం నెలకొంది. ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో కార్డులు లేని వారు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ ప్రకటనతో హర్షం

కొత్తగా వివాహాలు చేసుకున్న వారికి అర్హత ఉన్నా.. రేషన్‌కార్డులు లేకపోవడంతో ఆహార భద్రతా పథకంతో పాటు పలు పథకాలకు దూరమవుతున్నారు. తాజాగా ప్రభుత్వ ప్రకటనతో దరఖాస్తుదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

- మేడ్చల్‌-మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో ప్రస్తుతం 10,82,348 రేషన్‌ కార్డులు ఉండగా, 35,40,883 మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఇందులో మేడ్చల్‌-మల్కాజిగిరి జిల్లాలో 5,32,938 రేషన్‌కార్డులు ఉండగా.. 17,18,351 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఏళ్లుగా రేషన్‌ కార్డులు అందకపోవడంతో కొంతమంది అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రజాపాలనలో..

ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్‌ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించింది. నగర శివారు 3.89 లక్షల దరఖాస్తులు పౌరసరఫరాలశాఖ అధికారులకు చేరాయి. తాజాగా సంక్రాంతి నుంచి కొత్త కార్డులను జారీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో మరోసారి స్వీకరించే అవకాశాలున్నాయి. ఈ ప్రక్రియ కోసం అవసరమైన మార్గదర్శకాలు జనవరి మొదటి వారానికి కొలిక్కి రానున్నాయి.

ఆదేశాలు రాగానే....

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే కొత్తరేషన్‌ కార్డుల జారీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికార వర్గాలు ప్రకటించాయి. ప్రభుత్వ నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని అధికారులు చెబుతున్నారు.

రేషన్‌కార్డులు ప్రామాణికం

ఉచిత బియ్యంతో పాటు ప్రభుత్వ పథకాలకు రేషన్‌ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసి, ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డులను జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వాటి కోసం.. దరఖాస్తు చేసుకున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.

ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం

రంగారెడ్డినగర్‌: ఓద్దులావాగుపల్లి వాసుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఉత్సాహంగా కొనసాగింది.. రంగారెడ్డినగర్‌ డివిజన్‌ గాంధీనగర్‌ వైఎంఎస్‌ ఫంక్షన్‌ హాల్‌లో హైదరాబాద్‌ నగరంలో స్థిరపడిన ప్రకాశం జిల్లా, రాచర్ల మండలం, ఓద్దులావాగుపల్లి వాసుల గెట్‌ టు గెదర్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆడుతూ, పాడుతూ సందడి చేశారు. ప్రతి సంవత్సరం డిసెంబర్‌ 25న ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని అధ్యక్షుడు మధురై వెంకట రంగారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మారుడు వెంకటరంగారెడ్డి, అన్నపురెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఏవీ శివారెడ్డి, కోశాధికారి మదిరి అల్లురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

కుత్బుల్లాపూర్‌: సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌ నేత కూన శ్రీశైలంగౌడ్‌ అన్నారు. బుధవారం చింతల్‌ డివిజన్‌ రంగానగర్‌ కాలనీ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ నూతన కమిటీ సభ్యులు అధ్యక్షుడు బండారు వరప్రసాద్‌ ఆధ్వర్యంలో శ్రీశైలంగౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించి కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్‌ మాట్లాడుతూ రంగానగర్‌లో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా వాజ్‌పేయి శత జయంతి



రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్‌, నాయకులు కాంతారావు, రాజేశ్వరరావు

చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించిన బీజేపీ శ్రేణులు

- ఆయన సేవలను గుర్తు చేసిన నాయకులు
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్‌



ఎల్లమ్మబండ చౌరస్తాలో కుమార్‌ యాదవ్‌, బీజేపీ నాయకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్‌ బిహారీ వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీ ఈటల రాజేందర్‌ బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావులతో కలిసి వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్యాలయం ఎదురుగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్‌రావు, సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్‌ శ్రీకర్‌రావు, మూసాపేట డివిజన్‌ కార్పొరేటర్‌ మహేందర్‌ పాల్గొన్నారు.

హెచ్‌ఎంటీ శాతవాహన నగర్‌లో..

ఆల్విన్‌కాలనీ: హెచ్‌ఎంటీ శాతవాహన నగర్‌లో డివిజన్‌ అధ్యక్షుడు నవీన్‌గౌడ్‌ అధ్యక్షతన జయంతి నిర్వహించారు. అదేవిధంగా ఎల్లమ్మబండ ప్రధాన కూడలిలోని వాజ్‌పేయి విగ్రహానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్‌యాదవ్‌, బీజేపీ నాయకులు నరేందర్‌ రెడ్డి, రామరాజు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కేశవరావు, మణిభూషణ్‌, నర్సింగ్‌యాదవ్‌, కమలాకర్‌రెడ్డి, రాజు, రఘు, రమేష్‌, జ్యోతి, రమేష్‌, శ్రీనివాస్‌ పాల్గొన్నారు.

జనతానగర్‌లో....

మూసాపేట: మూసాపేట డివిజన్‌ ఉపాధ్యక్షులు రవిగౌడ్‌ ఆధ్వర్యంలో జనతానగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కార్పొరేటర్‌ కొడిచర్ల మహేందర్‌ హాజరయ్యారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్‌ శ్రీకరరావు, నాయకులు మల్లేష్‌గౌడ్‌, సద్గుణ, సదానంద్‌, శైలేష్‌, మనోహర్‌, ఐలయ్య యాదవ్‌, రమేష్‌, శోభరాజన్‌ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

మోతీనగర్‌: నార్లపురం శ్రీనివాస్‌ ఆధ్వర్యంలో పర్వత్‌నగర్‌ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి సుదర్శన్‌, కూకట్‌పల్లి నియోజకవర్గ అధికార ప్రతినిధి అమ్రేష్‌ రాజు హాజరై నివాళి అర్పించారు. కార్యక్రమంలో బొల్లు శ్రీనివాస్‌రావు, తుంగం శ్రీనివాసరావు, సత్యనారాయణ, దామోదర్‌, హరికృష్ణ, రవి, మల్లేష్‌, నాగరాజుగౌడ్‌, రామకృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.



జనతానగర్‌లో కేక్‌ కట్‌ చేస్తున్న కార్పొరేటర్‌ కొడిచర్ల మహేందర్‌, నాయకులు



పర్వత్‌నగర్‌ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు